క్లుప్తంగా

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

దొడ్లేరు(క్రోసూరు): మండలంలోని దొడ్లేరులో ఏకధాటిగా కురుస్తున్న వాన కారణంగా వేకువ జామున షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి ఇంటిలోని సామగ్రి, నగదు దగ్ధమైన ఘటన బుధవారం వేకువజామున చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పొలం స్వరూపరాణి వరండాలో నిద్రిస్తుండగా ఇంటిలోని విద్యుత్ మీటర్ షార్ట్‌సర్క్యూట్ గురై మంటలు అంటుకున్నాయి. దీంతో ఇంటిలోని ఫ్రిజ్, బీరువాలోని దుస్తులు, ఆభరణాలు, పిల్లల కాలేజీ ఫీజుల కోసం దాచిపెట్టుకున్న సుమారు రూ.50 వేలు నగదు అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయి. క్రోసూరు అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పటం జరిగింది. ప్రభుత్వం చొరవ చూపి బాధితురాలిని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

28 నుంచి శ్రీవారికి ప్రత్యేక అలంకరణలు

సత్తెనపల్లి: పట్టణంలోని వడ్డవల్లి శ్రీ రామాలయం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 28 నుంచి కళ్యాణ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక అలంకరణలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఈ నెల 28న కళ్యాణ వెంకటేశ్వర స్వామిని వేణుగోపాలస్వామిగా, 29న మత్స్యావతారం, 30న కూర్మావతారం అలంకరణలు చేపట్టి పూజలు నిర్వహిస్తారన్నారు. ప్రారంభం రోజున రాములవారికి పూలంగి సేవ జరుగుతుందని వివరించారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు



సత్తెనపల్లి: దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయి శతజయంతి వేడుకలు పట్టణంలోని బీజేపీ కార్యాలయం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన భారత దేశానికి అందించిన సేవలను పార్టీ నేతలు పలువురు కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కట్టా శంకరరావు, పట్టణ అధ్యక్షుడు కందకట్ల శంకర రావు, ప్రధాన కార్యదర్శులు ఏ కమలాకర్, జి.మణికంఠ, కోశాధికారి కె.వి. శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పగడాల సాంబశివరావు, గద్దం శివశంకర్, పులిపాటి శ్రీరామమూర్తి, పులిపాటి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు వేపూరి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు మాడ రమేష్, ఓరుగంటి హరిబాబు, బుర్లగడ్డ సుధీర్, కోటిరెడ్డి, సాంబశివరావు పాల్గొన్నారు.


మనుస్మృతి దహనపై అవగాహన ఉండాలి

క్రోసూరు: మనుస్మృతి సమాజంలో ఎన్ని రకాలుగా అరాచకాలు చేసిందో ప్రజలందరూ తెలుసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ మండలి గౌరవ చైర్మన్ గార్లపాటి దాసు బుధవారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బహిరంగంగా తగులు పెట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఊపిరి పోశాడన్నారు. మనుధర్మ శాస్త్రం ప్రతులను తగులు పెట్టిన రోజు డిసెంబర్ 25 రోజు అని అన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

సత్తెనపల్లి: రహస్యంగా పేకాటాడుతున్నారని అందిన సమాచారం మేరకు సత్తెనపల్లి రూరల్ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల సమీపంలోని జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న గృహాల సమీపంలో ఖాళీగా ఉన్న గృహంలో 13 మంది రహస్యంగా పేకాటాతున్నారు. విషయం తెలుసుకున్న సత్తెనపల్లి టౌన్ సీపీ బి.బ్రహ్మయ్య నేతృత్వంలో సత్తెనపల్లి రూరల్ ఎస్ఐ షేక్ అమినుద్దీన్, సిబ్బంది దాడులు నిర్వహించారు. 13 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.7.57 లక్షలు నగదు, 11 సెల్ ఫోన్‌లు స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేశారు.

మానవాళిలో ఆనందం నింపిన ఏసుక్రీస్తు



పెదకూరపాడు: ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన ఏసుక్రీస్తు జన్మదినమే క్రిస్మస్ పండుగ ఉద్దేశమని ఆంధ్ర యువాంజిలికల్ లూథరన్ చర్చి పాస్టర్ రెవరెండ్ నరేష్ కుమార్ అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని పెదకూరపాడులోని లూథరన్ చర్చిలో బుధవారం పాస్టర్ నరేష్ కుమార్ ఉపదేశించారు. ప్రపంచానికి ప్రేమ, మానవత్వం నేర్పిన కరుణామయుడు క్రీస్తు అన్నారు. జననానికి గుర్తుగా, ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగ అన్నారు. ఎంతో పవిత్రమైన పండుగ అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో క్రైస్తవులు క్రిస్మస్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బలుసుపాడులోని లూథరన్ చర్చిలో క్రిస్మస్ కేక్‌ను మండల టీడీపీ నాయకులు గంటా పాపయ్య కట్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ విజయ్ చందర్, గంజిమాల విజయబాబు తదితరులున్నారు.

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

- చర్చిల్లో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు
- మార్మోగిన జీసస్ కీర్తనలు, పాస్టర్ల దైవ సందేశం
- అంతటా ఘనంగా క్రిస్మస్ పర్వదినం



ముప్పాళ్లలోని బాప్టిస్ట్ చర్చిలో క్రీస్తు సందేశాన్ని అందిస్తున్న పాస్టర్ రవికుమార్



రాజుపాలెం చర్చిలో క్రీస్తు బోధనలు వినిపిస్తున్న పాస్టర్

సత్తెనపల్లి: హ్యాపీ క్రిస్మస్.. మేరీ క్రిస్మస్ ... అంటూ క్రైస్తవులు బుధవారం క్రిస్మస్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే ప్రార్థనా మందిరాల్లో క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సభ్యులతో కలసి చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఉదయం నుంచి సాయం త్రం వరకు విడతల వారీగా ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

క్రీస్తు జన్మ వృత్తాంత గీతాలు...

సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లోని అన్ని చర్చల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాస ప్రార్థనలు, మిడ్ నైట్ మాస్ వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువతీ, యువకులు వేసిన నాటకాలు, ఆలపించిన గీతాలు అలరించాయి. క్రీస్తు జననం, ఏసు చెప్పిన బోధనలు, ఆయన పంచిన ప్రేమ, ఆయన చూపిన శాంతి మార్గం తదితర వాటిని నాటికల రూపంలో ప్రదర్శించారు.

జీసస్ మాట ప్రపంచశాంతికి బాట...

ప్రార్థన మందిరాల్లో దైవ సందేశకులు క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. క్రీస్తు పశువులపాక అంటే అతి సాధారణ ప్రదేశంలో జన్మించి సామాన్య జనులకు ఆశాజ్యోతి అయ్యా డన్నారు. ఇతరులను ప్రేమిస్తూ ఆపన్న సమయంలో చేతనైన సహాయం, సహకారాలు అందిస్తూ సమాజంలో మానవత్వాన్ని నింపిన నాడే మనమందరం నిజమైన క్రిస్మస్ జరుపుకున్నట్లు అవుతుందన్నారు. జీసస్ మాటా ప్రపంచ శాంతికి భాట అని, నవ సమాజ నిర్మాణమే క్రిస్మస్ ధ్యేయమన్నారు. ప్రతి ఒక్కరూ మారు మనసు పొందాలని, నూతన జీవితాన్ని ప్రారంభించాలని ప్రబోధించారు. సమాజంలో పెద్దలను గౌరవిస్తూ పిల్లలను ప్రేమిస్తూ సమ సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. క్రీస్తు జననం నవ సమాజ నిర్మాణం కోసమేనన్నారు. దేవాది దేవుడు దీనాది దీనునిగా జన్మించి నేటి సమాజసేవకులకు మాతృకగా నిలిచారన్నారు. సాటి మనుషులపై ప్రేమ, నిస్సహాయులపై కరుణ, శత్రువులపై క్షమాగుణం వంటి క్రీస్తు సందేశాలు మనల్ని సన్మార్గంలో నడిపించాలని, అందరిపై క్రీస్తు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పేదలకు నూతన వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రేమ విందు అందించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

అమరావతి:క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన అమరావతి పల్లోటి ఆర్‌సీఎం చర్చి ఫాదర్ భాస్కర్ ఆధ్వర్యంలో మంగళవారం అర్ధరాత్రి ప్రత్యేక దివ్యబలిపూజా నిర్వహించారు. కొవ్వొత్తులతో ప్రదర్శనలతోపాటుగా ప్రత్యేక ప్రార్థన లు నిర్వహించారు. ఫాదర్లు మాట్లాడుతూ క్రీస్తు తన సందేశాలతో మానవాళిని అసత్యం నుంచి సత్యం వైపునకు, అంధకారం నుంచి వెలుగువైపునకు, మరణం నుంచి నిత్య జీవం వైపునకు నడిపిస్తాడన్నారు. క్రిస్మస్ సందర్భంగా పలు చర్చిలలో బాలబాలికలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అలాగే అత్తలూరు, వైకుంఠపురం ఆర్‌సీఎం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం అమరావతి తెలుగు బాప్టిస్టు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బుధవారం వేకువజాము నుంచి అన్ని గ్రామాల చర్చిలలో క్రిస్మస్ వేడుకలలో భాగంగా క్రీస్తును గూర్చిన సందేశాలను ఆధ్యాత్మిక ఉపదేశాలతోనే కాకుండా అందంగా అలంక రించటంతో చర్చిలు నూతన శోభ సంతరించుకున్నాయి.



పట్టణంలోని తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చిలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న దృశ్యం



పట్టణంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సంఘ నాయకులు

నకరికల్లు మండలంలో..

నకరికల్లు: మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు బుధవారం ఘనంగా నిర్వహించారు. నకరికల్లు, చల్లగుండ్ల, కుంకలగుంట, చేజర్ల, గుండ్లపల్లి, కండ్లకుంట, దేచవరం తదితర గ్రామాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. ఆయా చర్చిల పాస్టర్‌ల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం ప్రార్థనలు జరుపుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ముప్పాళ్లలో..

ముప్పాళ్ల: మండలంలోని అన్ని గ్రామాల్లోను క్రిస్మస్ పండుగ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఆయా గ్రామాల్లోని చర్చిలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. క్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయా గ్రామాల్లోని చర్చిలలో తెల్లవారుజామునుంచే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో సంఘకాపరులు క్రీస్తు సందేశాన్ని అందించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్రిస్మస్ ట్రీ ఆకారంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆయా గ్రామాల్లోని చర్చిలలో జరిగిన సామూహిక ప్రార్థనల్లో మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

మానవాళి జీవితాల్లో వెలుగులు..

రాజుపాలెం: మండలంలోని అన్ని గ్రామాలలోని చర్చిలలో క్రీస్తు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్‌చేశారు. మానవాళి జీవితాలలో వెలుగులు నింపేందుకే ఏసుక్రీస్తు భూమిపై అవతరించినట్లు పాస్టర్ మత్తయ్య అన్నారు. పాస్టర్లు క్రీస్తు బోధనలను ఆలపించారు. గణపవరం, ఇనిమెట్ల, అనుపాలెం, కోటనెమలిపురి, పెదనెమలిపురి చర్చిలలో క్రీస్తు బోధనలను వినిపించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



పట్టణంలోని లూథరన్ చర్చిలో సందేశం ఇస్తున్న పాస్టర్ రెవరెండ్ స్వరూప్‌కుమార్



పట్టణంలోని లూథరన్ చర్చిలో ప్రార్థనలో విశ్వాసులు



పట్టణంలోని బాగ్స్‌మెమోరియల్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో సందేశం ఇస్తున్న సంఘ కాపరి



గీతాలు ఆలపిస్తున్న విశ్వాసులు..



అమరావతి ఆర్‌సీఎం చర్చిలో సువార్తను తెలియజేస్తున్న ఫాదర్లు భాస్కర్, అనీల్ కుమార్



హాజరైన భక్తులు

క్రోసూరు మండలంలో ఘనంగా వేడుకలు



క్రోసూరు ఏఈఎల్‌సీ చర్చిలో ప్రసంగిస్తున్న ఫాదర్ సుందరరావు

క్రోసూరు: క్రిస్మస్ పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రోసూరు, 88 త్యాళ్లూరు, పీసపాడు, పారుపల్లి, ఎర్రబాలెం, గుడిపాడు, నాగవరం, హసనాబాద్, దొడ్లేరు ,ఆవులవారిపాలెం, పెరికపాడు, అనంతవరం, విప్పర్ల, ఊటుకూరు, బయ్యవరం, అందుకూరు, బాలెమర్రు గ్రామాల్లోని ప్రార్థనా మందిరాల్లో, చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏసు ప్రభువు జన్మించి, మానవాళికి ఆయన చూపిన మార్గం గురించి ఫాదర్లు, బోధకులు, పాస్టర్లు ఆయా మందిరాల్లో భక్తులకు వివరించారు. క్రోసూరులోని ఏఈఎల్ చర్చి నందు ఫాదర్ డాక్టర్ రెవ.సుందరరావు ప్రసంగించారు.

ప్రేమ, క్షమ క్రీస్తు సందేశం

సత్తెనపల్లి: ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళిని సన్మార్గంలో నడిపిస్తున్నాయని సత్తెనపల్లి మాజీ శాసనసభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి క్రీస్తు బోధనలు ఎంతో అవసరమని, క్రీస్తు ప్రపంచంలోనే ప్రతి వ్యక్తి ప్రేమ, దయ, కరుణ ఒకరిపై ఒకరు చూపించడం ద్వారా మాత్రమే ప్రపంచంలో శాంతి అనేది వర్ధిల్లుతుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలు అనుసరించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి జ్ఞాన రాజ్ పాల్, పీసీసీ కార్యదర్శి మాధంశెట్టి వేదాద్రి, కాంగ్రెస్ నాయకులు షేక్ చాన్‌బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త లక్ష్మయ్య, రాజుపాలెం, ముప్పాళ్ల మండల పార్టీ అధ్యక్షులు షేక్ మహమ్మద్ ఆరిఫ్, కోట ఆనంద్, జిల్లెళ్ల పాల్ రాజ్, కోరబండి ఆంటోనీ, కార్యాలయ ఇన్‌చార్జ్ శేఖర్, వీరారెడ్డి కోటా సాంబ శివరావు,వెంకట్రామిరెడ్డి, మెకానిక్ శివ, గుజ్జర్లపూడి కన్నా పాల్గొన్నారు.



పట్టణంలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి



పట్టణంలోని క్రిస్టియన్‌పేటలో గీతాలు ఆలపిస్తున్న మహిళలు



ప్రార్థనలలో పాల్గొన్న భక్తులు



యార్డులో ధాన్యం బస్తాలను భద్రం చేసిన రైతులు

వర్షాలతో ఇక్కట్లు



నడికుడి మార్కెట్ యార్డులో . ధాన్యంపై కప్పిన పట్ట మీద వర్షపు నీరు



కారెంపూడిలో ధాన్యంపై కప్పిన పట్టలపై నిలిచిన నీరు

దాచేపల్లి : తుపాను రైతులను భయాందోళనకు గురిచేస్తోంది. శనివారం నుంచి వర్షం దశల వారీగా కురుస్తోంది. నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్లాట్‌ఫాంపై రైతులు ధాన్యం ఆరబోశారు. వర్షానికి తడవకుండా రాశులపై టార్పాలిన్ పట్టలు కప్పారు. మరికొందరు ధాన్యాన్ని బస్తాల్లో నింపి, భద్రం చేసుకున్నారు. వర్షాలకు అదనపు ఖర్చులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

రైతు గుండెల్లో తుఫాన్

- కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న వర్షాలు
- మొలకలు వస్తున్న వరి కుప్పలు
- నష్టాన్ని అంచనా వేసే నాథుడే కరువయ్యారంటూ ఆవేదన



జంగమహేశ్వరపురంలో టర్పాలిన్ పట్టపై నిలిచిన వర్షపు నీరు



కల్లంలో ధాన్యంపై పట్టలు కప్పిన రైతులు

గురజాల : విపత్తుల సమయంలో పంట నష్టాలను పర్యవేక్షించి, నష్టాన్ని ప్రభుత్వం అధికారులతో లెక్కలు వేయిస్తుంది. అయితే ప్రస్తుతం గురజాల నియోజకవర్గంలో కోత కోసి, ఆరబెట్టిన వరి ధాన్యం మొత్తం వర్షపు నీటిలో తడిసిపోయింది. గత మూడు రోజుల క్రితం దాచేపల్లి మార్కెట్ యార్డులో ఆరబోసిన వరి ధాన్యం కూడా తడిసిపోయింది. గురజాల, మాచవరం, పిడుగురాళ్ల మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో అరబెట్టిన ధాన్యానికి కూడా ఇదే పరిస్థితి. వరి పైరు నేలకొరిగి ఎందుకు పనికిరాకుండా పోయాయి. గత ప్రభుత్వంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు కలిసి గ్రామాల్లో రైతుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి, ఉన్నతాధికారులకు నివేదికలు పంపించేశారు. రైతులను ఆదుకునే పరిస్థితి ఉండేది. ప్రస్తుత పభుత్వం ,అధికారులకు ఎటువంటి ఆదేశాలు జారీ చేయలేదని రైతులు వాపోతున్నారు.

రైతుల బాధ వర్ణనాతీతం

టార్పాలిన్ పట్టలు సరిగ్గా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న చిన్న టార్పాలిన్ పట్టలు తీసుకుని వెళ్లి పంటను కాపాడుకోవల్సి వస్తుందని రైతులు అంటున్నారు.

గతంలో వచ్చిన రెండు తుఫాన్‌లను తట్టుకుని ముందుకు సాగిన రైతులకు గత మూడు రోజులుగా కురుస్తున్న మూడో తుఫాన్‌కి మాత్రం కల్లాల్లో ధాన్యం అక్కడక్కడ తడిసినట్లు చెబుతున్నారు.

జాతీయస్థాయి స్కూబా డైవింగ్ క్యాంప్‌లో ఎన్‌సీసీ క్యాడెట్స్



నరసరావుపేట రూరల్: వైజాగ్ నావల్ కమాండ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈనెల 17నుంచి 24వ తేదీ వరకు నిర్వహించిన స్కూబా డైవింగ్ ట్రైనింగ్ క్యాంప్‌కు నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు ఎన్‌సీసీ క్యాడెట్స్ పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఈ శిబిరానికి 480 మంది క్యాడెట్స్ హాజరుకాగా మెడికల్, స్విమ్మింగ్ పరీక్షలు నిర్వహించిన అనంతరం 110 మందిని ఎంపికచేసినట్టు తెలిపారు. కళాశాల సీనియర్ క్యాడెట్స్ డి.అప్పలనాయుడు, సి.హెచ్. మణికుమార్‌లు ఎంపికై జాతీ యస్థాయి శిక్షణను పూర్తిచేసుకున్నట్టు వివరించారు. ప్రకృతి పట్ల మనకున్న కర్తవ్యాన్ని ఏ విధంగా నిర్వర్తించాలి, మానసిక ప్రశాంతతను ఏ విధంగా పెంపొందించుకోవాలి, సముద్రంలో నిక్షిప్తమైన సంపద, నిక్షేపాలు గురించి శిక్షణలో క్యాడెట్స్‌కు అవగాహన కల్పించినట్టు పేర్కొన్నారు. జాతీయస్థాయి స్కూబా శిక్షణలో పాల్గొన్న క్యాడెట్స్‌ను కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, కార్యదర్శి మిట్టపల్లి రమేష్, ఎన్‌సీసీ అధికారి మేడికొండ రాజేష్ బాబులు అభినందించారు.

వృద్ధురాలి మెడలో బంగారు చైను చోరీ

ఈపూరు (శావల్యాపురం): మండల కేంద్రం ఈపూరులో వృద్ధురాలి మెడలో బంగారు చైను లాక్కొని పోయిన సంఘటన చోటుచేసుకున్నట్లు ఎస్సై యం. ఉమామహేశ్వరావు బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు మేరకు గ్రామానికి చెందిన గుంటకల పేరమ్మ వృద్ధురాలు తన ఇంటిలో గత నాలుగు రోజుల నుంచి టీవీ ప్రసారాలు రావటం లేదని సాయిరామ్‌కు సమాచారం ఇచ్చింది. ఇదే అదునుగా భావించి పక్కనే ఉన్న మంచపై వృద్ధురాలిని నెట్టి ఆమె మెడలో ఉన్న మూడు సవర్ల బంగారు చైను లాక్కొని పారిపోయాడు. ఈ ఘటనపై గుంటకల పేరమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మద్యం దుకాణంలో చోరీకి విఫల యత్నం

- సీసీ కెమెరాలు ధ్వంసం
- దుకాణ తాళాలు పగుల గొట్టిన దుండగులు



రొంపిచర్ల: మండలంలోని వి.రెడ్డిపాలెం గ్రామంలో మద్యం దుకాణంలో దుండగు లు చోరీకి విఫల యత్నం చేసిన బుధవారం వెలుగు చూసింది. సేకరించిన సమా చారం ప్రకారం.. గ్రామంలోని మద్యం దుకాణంలో చోరీకి వచ్చిన అగంతకులు అక్కడ ఉన్న సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. అనంతరం మద్యం దుకాణ తాళాలను పగుల గొట్టారు. ఉదయం మద్యం దుకాణం తెరిచేందుకు వచ్చిన సిబ్బంది తాళాలు పగులగొట్టి ఉండటాన్ని చూసి కంగారు పడ్డారు. దుకాణంలోకి వెళ్లి పరిశీలించగా ఉండాల్సిన నగదు, మద్యం నిల్వలు అలానే ఉన్నాయి. దుండగులు తాళాలు పగుల గొట్టి దుకాణంలోకి ప్రవేశించే సమయంలో జన సంచారం రావటంతో పారిపోయి ఉంటారని భావిస్తున్నారు. సంఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

రేపు అయ్యప్ప పడిపూజ మహోత్సవం

పాలువాయి(రెంటచింతల): పాలువాయిలో శుక్రవారం అయ్యప్పస్వామి పడిపూజ మహోత్స వం నిర్వహించనున్నట్లు గురుస్వామి బద్దూరి బ్రహ్మానందరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6 గంటలకు 18 మెట్ల కలశ పూజ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. నర్సరావుపేటకు చెందిన కృష్ణ ఆర్కెస్ట్రాతో అయ్యప్ప నామ సంకీర్తన జరుగుతుందని తెలిపారు. రాత్రి 10 గంటలకు స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేసిన ట్లు పేర్కొన్నారు. అగ్నిగుండం ప్రవేశం ఉంటుందన్నారు. అయ్యప్ప స్వాములు, భవానీలు, శివ స్వాములు, భక్తులు పాల్గొనాలని తెలిపారు.